కౌలమ్ముదిటుని కథ

# పందెం

"ఆ పంద మార్చి నలభై పెట్టండి. ఇంటి వాళ్ళు గోలపెట్టేస్తున్నారు. మన మీటరు మనకుంటే బావుణ్ను. ఇష్టం వచ్చినన్నివాట్ల బల్బు పెట్టుకోవచ్చు." శ్రీమతి అంది.

"ఆ గుడ్డి వెలుగులో ఏం చదువు కుంటాం" విసుక్కుంటూ లేచాను బల్బు మార్చడానికి.

అప్పటికే సాయంత్రం నుంచి వెలుగు తున్న బల్బేమో. బాగా వేడెక్కిపోయింది.

"ఆ తువ్వాలందుకో" అన్నాను.

"ఏం! బల్బంత వేడిగా వుందా....?"

"ముట్టుకు చూస్తే తెలుస్తుంది. ఎంత వేడిగా వుందో...."

"ఆ మాత్రం వేడి ఓర్చలేకపోతే మీరేం మగాళ్ళండీ..." నవ్వుతూ అంది.

"నువ్వు పెద్ద ఆడదానివిగనీ- ఈ బల్బు వుత్తిచేత్తో పట్టుకో చూద్దాం...."

"ఎంత పందెం....?"

"రూపాయిస్తాను."

"బోడి రూపాయికోసం చెయ్యి కాల్చు కోవాలా?"

"మరి....!"

"పందిస్తే ప్రయత్నిస్తా...."

"పందా....! దులుపుకు రావాలి...."

"దులుపుకొస్తారో... ఏరుకొస్తారో...."

"పోనీ రెండిస్తా...."

"పది తగ్గిస్తా....లాంభై చాలు...."

"అయిదు...."

"ఎనభై ...."

"పది...."

"డెభై ...."

"ఇరవై ...."

"అరవై ...."

"ముప్పై...."

"ఏభై "

"ఆఖరిమాట నలభై ఇస్తా...."అన్నాను నేను.

"సరే మీ మాటే కానివ్వండి...." ఉత్తి చేత్తో బల్బు అందుకుంది శ్రీమతి.

అప్పటికే అది చల్లారిపోయి అర గంటైంది.

—అంగర వెంకటశివప్రసాదరావు

వాస్తవం కాని కథలావుంది కదూ! నిద్ర వస్తోంది నేను వెళ్తాను. గుడ్‌బై" చెప్పి చక చక రూంలోకి వచ్చి తలుపులు మూసి లైటు ఆర్పి కిటికీలోంచి ఆయన్ను గమ నించసాగాను.

ఆయన మొహం నెత్తురు రంగులోంచి మామూలుగా క్రమంగా మారింది. నా గది వేపు భయంగాచూసి. ఎవరో తరుముతున్న వాడిలా పరిగెత్తి ఇంట్లోకి వెళ్ళి తలుపు బంధించుకున్నాడు.

నేను చిన్నగా నవ్వుకుని పడకవేపు కదిలాను.

*   *   *

"తిలక్ గార్డెన్"లో కూర్చుని. ఏమీ తోచక పచ్చగడ్డి పరకల్ని కొరకసాగాను. రూంలో చేరి దాదాపు 20 రోజులు కావ స్తోంది.

"హలో కుమార్" అంటూ వచ్చి ప్రక్క జేరగిలబడింది జ్ఞాన.

"హలో!" విష్ చేశాను. 'విషయా లేంటి?' కళ్ళతో అడిగాను.

"ఆ ఏమున్నయ్! పనేమీలేదు పెళ్ళి కాలేదు. టైం పాస్ యిక్కడికి వస్తున్నా మీ కంపెనీ దొరుకుతోంది." కళ్ళు చక్రాల్లా త్రిప్పుతూ చెప్పింది జ్ఞాన.

"మరి టైంపాస్‌కి పెళ్ళి చేసుకోరాదూ?" అడిగాను.

"అదే వేటలో వున్నాను" – కొంటె సమాధానం.

"అది సరేకాని నీకీ రోజు ఓ గమ్మత్తైన నిజం చెప్తాను. నీవు లైబ్రరీలో నన్ను ఎక్కడో చూశానని అన్నావుగదా. కరెక్ట్ నన్ను చూశ్చేదుకదూ నా ఫొటో పేపర్లో చూశావు. దానికి సంబంధించిన విషయాలే యిప్పుడు చెప్తా! ఆగాను.

"చెప్పండి"అంటూ ఆసక్తిగా ముందుకు జరిగింది. పార్కులో ఓమూలగా వున్నాం. కాబట్టి ఎవరూ చూడ్డంలేదు. మాట్లాడినా ఎవరికీ వినపడవు. సర్దుకుని చెప్పసాగాను.

"నీవు ఆ మధ్య అత్యంత ప్రజాదృష్టికి వచ్చిన హంతకులు బిల్లా, రంగాల గురించి తెలుసుకునే వుంటావ్. ముందు కొద్దిగా నా గురించి చెప్తాను.

"నాకు చిన్నప్పటినుంచి ట్రాజడీ అంటే యిష్టం. చిన్న వయసులో పురుగులను చంపుతుండేవాన్ని. తర్వాత ఎలుకల్ని. కోళ్ళను. పిల్లులను. కుక్కలను సరదాగా చంపేవాన్ని. శాడిజం అంటే తెల్సుగా. అదే టైపు. వాటిని చంపుతే నాకు ఆనం దంగా వుండేది. రోజూ దేన్నో ఒకటి చంపేవాన్ని, మనుషుల్ని మినహా.

నాకు చదువు పెద్దగా అబ్బలేదు. స్కూల్లో తోటివాళ్ళను బాదబాది ఆనం దించేవాణ్ణి. క్రమశిక్షణలో పెంచేందుకు తల్లి తండ్రులు లేరు. క్రమ క్రమంగా మనుషుల్నికూడా చంపాలని ఉబలాటంగా వుండేది. నా హృదయం ఎప్పుడెప్పుడు చంపాలా? అని ఉబలాటపడేది. కాని మనుషులను చంపడం అతి పెద్దనేరం. నేరంకాని రీతిలో చంపడమెలా అని ఆలో చిస్తుండేవాణ్ణి.

"కాలం దొర్లసాగింది. చచ్చి చెడి చివరకు ఓ ఉద్యోగాన్ని సంపాదించాను. ఉద్యోగరీత్యా నేను మనుషుల్ని చంపితే నేరం కాదు. పైగా పారితోషికం.... యిప్పుడు చెప్పు నా ఉద్యోగం ఏమిటో?...." ఆగాను.

ఆశ్చర్యంగా నా వేపు చూడసాగింది.

"సైనికుడిననుకున్నావా? కాదు. నేను కోర్టులు ఉరిశిక్షలు వేసిన వ్యక్తుల్ని ఉరి తీస్తాను. నా ఉద్యోగం ఇదే! నా అసలు పేరు చెప్పను? 'ఫకీరా'. ఆ మధ్య తిహార్ జైల్లో బిల్లా, రంగాలను ఉరి తీసింది నేనే. ఇప్పటికి 27 మందిని ఉరి తీశాను. అయితే నేను అజ్ఞాతంగా వుంటాను. ప్రభుత్వం నాకు ఫలానా రోజు ఉరి ఉంది అని సీక్రెట్ మెసేజ్ పంపుతుంది. వచ్చి ఉరి తీసి పారితోషికం పుచ్చుకు వెళ్తాను. మళ్ళీ చోటు మారుస్తాను. మనుషుల మధ్యే తిరుగుతాను. కాని నా ఉనికి బయటపడ నీయను. తెలిస్తే జనం హడలిపోతారు. అస హ్యించుకుంటారు. ఈమధ్య ఆఫర్స్ ఏమీ లేవు.

"పోతే ఈమధ్య మొన్న ప్రముఖ వ్యక్తి 'మక్బుల్ భట్'ను ఉరి తీసిన ఖ్యాతి నాదే. పత్రికల్లో ఏవిధంగానైతేనేమి నా ఫొటోలు. వివరాలు వచ్చాయి. అంతే. అప్పుడు మొద లయ్యాయి నాకు అసలు బాధలు.సమస్యలు. 'మక్బుల్ భట్'కి విదేశీ వ్యక్తుల మద్దతు వుండేది. ఆయన్ని ఉరి తీసినందుకు వారు నాపై కత్తి కట్టారు. నాపై హత్యా ప్రయత్నాలు మొదలయ్యాయి. నా సమ స్యను హోంమంత్రికి తెలియజేసి రక్షణ కోరాను. మంత్రిత్వశాఖలోని ప్రముఖ వ్యక్తులు నాకు ఒక సలహా ఇచ్చారు. ఆ ప్రకారమే నేను వేషం మార్చుకొని ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కేంద్ర మైన నిజామాబాదుకి వచ్చి రహస్య జీవనం సాగిస్తున్నాను.

"నా నిజస్వరూపం చూస్తే హడలిపోతావ్. ఇది మారువేషం. పోతే నాకు భారతదేశం లోని చాలా భాషలు అనర్గళంగా మాట్లాడటం వచ్చు.

నాతో నీ పరిచయం కలిగిన తర్వాత